త్రికోణం కొత్తకథ :

# సుందరకాండ

రచన :
'మహేశ్వర్'

ఆ బంగ్లా దగ్గర నిలబడే ముష్టివాడు: స్వాతి వానకు ఎదురుచూచే ముత్తెపు చిప్పలల్లే ఆ కళ్లు 'ఆమె' కారుకోసం ఎదురుచూస్తూంటాయ్.

కారూ ఒచ్చింది. కారులోంచి ఆమె దిగి బంగ్లాలో మాయమైంది. ఆ ముష్టివాడా కారుకు దండం పెడతాడు. దాని టైర్ల బుగ్గ నెత్తిన రాసుకుంటాడు. వాడలా ఎందుకు చేస్తున్నాడో ఎవ్వరికీ పట్టలేదు.

ఆమె మాత్రం ఈ ముష్టివాడి వికార చేష్టలు చూసేది. కాని ఎందుకలా చేస్తున్నావ్? అని గాని, అలా చెయ్యరాదని గాని, ఆజ్ఞాపించియుండ లేదు.

ఆమె: సుచాల బాలాదేవి. తారాపథాని కెగిరే తారల్లో అగ్రగణ్యురాలు, నాట్యకళా రాణి, ఊంఫ్, ఇట్, గర్ల్ మొదలైన బిరుదాలేవీ ఇంకా రాలేదు కాని, ఒచ్చే అవకాశాలు మాత్రం ఉన్నాయని చెప్పక తప్పదు.

తన ఫోర్డుకారు సొంతంగానే నడుపుకుంటుంది— డ్రైవరున్నప్పటికిన్నీ—!

కారణంకూడా ఉంది అందుకు! ఓ కళాభాయ్ ఆమె దగ్గరకి ఇంటర్వ్యూకని వెళ్ళి—"ఏమండీ ఆ ......ఫిల్ములో ఓ ఘాటైన సీనులో కారంత జోరుగా పోనిచ్చి, హృదయ భీషణమైన పల్టీ కొట్టించారే—మీకు నిజంగా మోటారు డ్రైవింగు ఒచ్చా" అని అడిగాడు.

ఆ కళామతల్లి కది మాయని మచ్చలా కనబడి; అప్పటినుండి ఇప్పటివరకూ కారు సొంతంగానే నడుపుకునే నేర్పు సంపాదించుకుంది.

స్టార్ సుచాలతో మీ కెప్పుడైతే పరిచయం కలగజేసేనో మరి ఆమెతోపాటు సుందర్రావును కూడా పరిచయం చెయ్యాల్సిన బాధ్యత నా మీదుంది.

సుందర్రావు ఓ ఊరూ, పేరూ, లేని గొప్ప చిత్రకారుడు. "నా చేతికి తిరగని కుంచె గాని, నా కుంచలు జల్లని రంగులుగాని, నా రంగులు జల్లే అందాలుగాని ఈ కళాప్రపంచపు పొలిమేరలో లేవ"నే గర్వం కలవాడు.

సుచాలకీ, సుందర్రావుకి, గాఢాతిగాఢనిగూఢ మైత్రి. ఆమెకి ఈయనపై గల ప్రేమ, అగాధం— అనిర్వచనీయం! ఈయనికి ఆమెపైగల అనురాగం, అనుపమానమైనది—!

* * *

"సుచాల్! ఎన్నాళ్లనుండో నిన్నో విషయం అడగాలనుకుంటున్నాను!"

"అనుకోండి!"

"ప్రతిరోజూ నీ కారుకి దండంపెట్టే ఆ ముష్టివాడి ప్రసక్తి నీ కెందుకు పట్టలేదు?"

జమున
మూలికామలాం

పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జి, మొదలయిన చర్మవ్యాధులను మాన్పుటలో అసమానమై, హిందూదేశ మంతటా ఖ్యాతిగాంచినది, అన్నిచోట్ల దొరుకును.

| | | |
|---|---|---|
| పెద్ద డబ్బీ వెల | .... | రు. 0-12-0 |
| చిన్న డబ్బీ | .... | రు. 0-2-6 |

✦

తయారుచేయువారు :
పిశె కెమికల్ వర్క్సు, గుంతకల్ (ఇండియా)

మద్రాసు ఏజెంట్లు :
**ALLIED TRADE AGENCIES,**
Thyagarayanagar, Madras.

"ఇన్ని వేలమంది ఇంటర్ వ్యూల కొచ్చి నన్నా విషయం అడగనే లేదు. ఆ ముష్టివెధవతో పలకరింపులు నా కెందుకు ?"

"కనీసం—ఆ బిచ్చగాడి ఉద్దేశాన్నైనా కనుక్కో—నేందుకు ప్రయత్నించాల్సింది—!"

"పిచ్చి వెధవ! నా కారుకి దండం పెడితే, నా దృష్టి వాడిమీద పడుతుందనీ, దయ దలచి నాలుగు డబ్బులు పారేస్తాననీ—ఆ నక్క వినయాలు వేస్తున్నాడు."

"పొరబాటు సుచాలా! వాడో గొప్ప కళారాధకు డల్లే కనబడుతున్నాడు. నీ పరిచయానికి తపించే ఏ మహానుభావుడో ఆ రూపంలో... ?"

"చాల్లెండి! మీ బుర్ర సరిగా పని చెయ్యటం లేదు. ఇదిగో సుందర్రావు గారూ నాకారు కాస్త దెబ్బతిని రంగూడిపోయింది. కొంచెం రంగు వేసి పెడుదురూ !"

"అలాగేలే—కాని రేపు నీకారు కడ్డంగా పడుకుంటే వాణ్ణేం చేస్తావ్— ?"

"చక్కా— నడిపించుకుపోతాను. 'అమ్మా' అని పిలుపు లేకుండా చస్తాడు !"

"ఎంత గర్వం సుచాల్—నీకు! ఆహా ఎంతటి అదృష్టవంతుడు వాడు—నీ కారుక్రింద పడి చస్తే వాడి కెంత కీర్తి—ఎంత గౌరవం—పేపర్లో పేరు—రేపొద్దున్న ఏ కళాభాగ్యైనా వ్రాయబోయే 'ఫిలిం డ్రమ్మ' లో వాడి కీర్తి శాశ్వతంగా గ్రంథస్తం కాబోతుంది. వాడు ధన్యాత్ముడు — సుచాల్—!"

"కారుక్రిందపడి చస్తే నోట మన్ను కొట్టుకు పోతాడు కాని ధన్యాత్ము డేమిటి ?"

"అలాకాదు. ఓ సాధారణ కారుక్రింద పడి చచ్చినవాడి చావులో గొప్పతనం లేదు. కాని, ఓ ఉత్కృష్టతారామణి సొంత కారు టైరు క్రింద ప్రాణత్యాగం సామాన్యంగా ఉండదు. పత్రికలో ఫోటో-స్మారక సభలు-కన్నీళ్ళు—ఆహా !"

* * *

నడచిపోయేడ్! దారుణమైన రబ్బరు టైర్లు, ఆ ముష్టివాడి గుండెలమీంచి. మెత్తగా నడిచి దుమ్ములు పిప్పిచేసేయ్-సుచాల బొలపిసరంత కూడా చలించలేదు. ముష్టివాణ్ణి ఆస్పత్రికి పట్టుకు పోయేరు.

ఆ మర్నాడు పేపర్లో:

"గుండెలు తీసిన ఫిలిం స్టార్ ! ఆర్టిస్టుమీంచి కారు నడిపించిన సాహసురాలు సుచాల బాలా దేవి !"

సుచాల గుండె ఆగి ఉండేదే. "ఆ ముష్టివాడు ఆర్టిస్టు సుందర్రావా ?" అని విభ్రాంతి చెందింది.

ఆ మర్నాటిపత్రికలో మరోదారుణమైనవార్త.

"సుచాల బాలాదేవిగారు తమ ఫోర్డు కారును బహిష్కరిస్తూ—చిత్రకారుడు సుందర్రావు గార్కి—తమ సానుభూతిని పంపేరు."


వందేమాతరం

శిల్వార్ కేఫ్

ఫలహార భోజన విశ్రాంతి భవనం



(ప్రాత ఆనంద భవనము)

439, మింటు స్ట్రీటు, మద్రాసు

ప్రారంభోత్సవము 7—2—44 జరుపబడినది. నవీన పద్ధతులపైన అన్ని సౌకర్యాలతో గూడి హాయి నిచ్చునట్టి విశ్రాంతి భవనం. ఈ భవనములో అన్ని పదార్థములు కమ్మని నేతితో తయారు కాబడి, రుచిగాను, శుచిగాను ఉండును. భోజనవసతి సౌకర్యములు మంచి ఏర్పాటులతో నుండును.

మీరు మద్రాసువచ్చినప్పుడు, శిల్వార్ కేఫ్కుదయచేసి, మీ వెండినాణెములకు సరియైనవిలువను పొందండి

(జి. యమ్. పటేల్, ప్రొప్రయిటరు)